# శివరాత్రి ఉత్సవాలు సంపూర్ణం


నిజాంసాగర్‌లోని చంద్రమౌళీశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే


పిట్లం రామేశ్వరాలయంలో అన్నపూజ నిర్వహిస్తున్న భక్తులు


దోమకొండలోని శివరాం మందిరం సమీపంలో వెలిసిన జాతర


నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో నిర్వహించిన కుస్తీపోటీల్లో తలపడుతున్న మల్లయోధులు


రుద్రారంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు


మహాపాదయాత్ర ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావుకు అందజేస్తున్న స్వామీజీ

- ఆలయాల్లో అన్నదానాలు, ప్రత్యేక పూజలు
- అగ్ని గుండాల ఏర్పాటు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 9: జిల్లావ్యాప్తంగా శివరాత్రి ఉత్సవాలు రెండో రోజు శనివారం సంపూర్ణమయ్యాయి. శుక్రవారం ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు శనివారం విరమించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద పెద్ద ఎత్తున అన్నదానాలు ఏర్పాటుచేశారు. పలు ఆలయాల వద్ద ఉదయం అగ్ని గుండాలు ఏర్పాటు చేయగా.. భక్తులు అందులో నుంచి నడిచారు. ఉత్సవాల సందర్భంగా జాతర, ఎండ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. భక్తులు శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణంతోపాటు లింగోద్భవ ఘట్టాలను వైభవంగా నిర్వహించారు. భక్తులు జాగరణ చేయగా.. ఆలయ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో భజనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిజాంసాగర్‌లోని చంద్రమౌళీశ్వర ఆలయం, మద్నూర్‌లోని సోమ లింగేశ్వర ఆలయాల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి రోజు ముక్కంటికి అభిషేకాలు చేయడం శుభప్రదమని అన్నారు.

జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో ఉన్న శ్రీ మహంతేశ్వర మల్లికార్జున స్వామి గురుమఠంలో శనివారం నిర్వహించిన భ్రమరాంభ – మల్లికార్జున స్వామి కల్యాణ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. 11వ తేదీన సద్గురు మహదేవ్ స్వామీజీ ఆధ్వర్యంలో చేపట్టే మహా పాదయాత్రకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. దోమకొండలోని శివరాం మందిర్‌లో శివరాత్రి పండుగను పురస్కరించుకొని శనివారం ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సమీపంలో చక్రతీర్థంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. బాన్సువాడతోపాటు మండలంలోని సోమేశ్వర్ గ్రామంలోని సోమలింగేశ్వర్, బోర్లం ఆదిబసవేశ్వర ఆలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ముగిశాయి.

**పోచారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం..**

నస్రుల్లాబాద్,మార్చి 9 : నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి సోమలింగేశ్వర ఆలయం వద్ద శనివారం మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, పుష్ప దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామల, నాయకులు మహేందర్‌రెడ్డి, ఎజాస్, మహేశ్, గిర్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణంలో పాల్గొన్న భక్తులు


పిట్లం రాజన్న ఆలయం వద్ద అగ్ని గుండంలో నడుస్తున్న భక్తులు


ఎల్లారెడ్డి నీలకంఠేశ్వరాలయం వద్ద అగ్నిగుండాలు నిర్వహిస్తున్న ఆలయ పూజారులు


మద్నూర్‌లోని సోమలింగేశ్వరాలయంలో నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్న భక్తులు


పిట్లం రామేశ్వరాలయంలో..


అచ్చంపేట సంగమేశ్వరాలయంలో..


రాచ్చేశ్వరాలయంలో నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్న భక్తులు

## సప్తాహం పరిపూర్ణం


తుకారాం మహరాజ్ కీర్తనలు ఆలపిస్తున్న భక్తుడు

గాంధారి, మార్చి 9: భక్త తుకారాం రచించిన గాథలను మండల కేంద్రంలో శనివారం ప్రధాన వీధుల్లో ఊరేగించారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని భోగేశ్వరాలయంలో వారం రోజుల నుంచి సప్తా హం, భజన కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం సప్తాహం ముగింపును పురస్కరించుకొని అందంగా అలంకరించిన పల్లకీలో భక్త తుకారాం రచించిన గాథలను (అభంగాలను) ఉంచి భోగేశ్వరాలయం నుంచి భజన చేస్తూ పాటలు పాడుతూ గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ఊరేగించారు. మహిళలు కలశాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. భోగేశ్వరాలయంలో సప్తాహం నిర్వహించిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్‌ఎస్ సమావేశానికి తరలిరావాలి

కామారెడ్డి/మాచారెడ్డి/బీబీపేట్/భిక్కనూరు,మార్చి 9 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్యాగార్డెన్‌లో నేడు (ఆదివారం) నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, మాచారెడ్డి, బీబీపేట్ మండలాధ్యక్షులు పగడాల బాల్‌చంద్రం, చెల్లాపురం వెంకట్ గౌడ్, భిక్కనూరు మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.



## త్రిలింగేశ్వరాలయంలో ఎడ్లబండ్ల ప్రదర్శన

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరు శివారులో ఉన్న శ్రీత్రిలింగేశ్వరాలయం ఆవరణలో శనివారం ఎండ్ల బండ్ల ప్రదర్శనను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం చుట్టూ అందంగా అలంకరించిన బండ్ల ప్రదక్షిణ చేపట్టారు. మండలంతోపాటు పరిసర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

– ఎల్లారెడ్డి, మార్చి 9





**WANTED**

★అక్వా అక్షర పవన్ ఎంటర్‌ప్రైజెస్‌లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Age 18-45 Years, సాలరీ మార్కెటింగ్ స్కిల్స్ బట్టి 10K- 40K వరకు ఉంటుంది. Only 6 hours time ✆ 9121825513 NTZ-324729

**WANTED**

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311806

**కోర్టు కేసులు**

★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777. NT-311861

**WANTED**

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5. NT-327958




**CHANGE OF NAME**

★I, CHINNAPOORAM MALAIAH, R/o. H.No. 7-81, Narsingpalli, Mugpal, Nizamabad-503 230, TS. Changed My Name to CHINNAPURAM MALLAIAH, S/o. Chinnapuram Narsaiah. NT-319478

**CHANGE OF NAME**

★I, CHINNAPOORAM GANGAWA, R/o. H.No. 7-81, Narsingpalli, Mugpal, Nizamabad-503 230, TS. Changed My Name to CHINNAPURAM GANGAVVA, W/o. Chinnapuram Mallaiah. NT-319478

**CHANGE OF NAME**


★I, CHINNAPOORAM ROOPA, R/o. H.No. 7-81, Narsingpalli, Mugpal, Nizamabad-503 230, TS. Changed My Name to CHINNAPURAM ROOPA, W/o. Chinnapuram Nadipi Sailu. NT-319478

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## శివయ్య సేవలో..

- సొంత ఖర్చుతో సొంత భూమిలో నిర్మాణం
- మందిరంలో ఆయనే పూజారి
- వివక్షను దూరం చేసేందుకు కృషి


పెద్దదేవాడలోని శివాలయం

బిచ్కుంద, మార్చి 9: ఒకప్పుడు గ్రామాల్లో దళితులను దేవాలయాల్లోకి అనుమతించేవారు కాదు. వారు ఊరి చివరన ఉండేవారు. అంటరానితనం అనే వివక్షను తొలగించాలని మండలంలోని పెద్ద దేవాడ గ్రామానికి చెందిన ఓ దళితుడు నిర్ణయించుకున్నాడు. శివ భక్తుడైన మారయ్య ముంబైలోని ఓ పెట్రోల్ బంకులో పనిచేసేవాడు. అక్కడ తాను దాచుకున్న డబ్బుతో గ్రామానికి చేరుకున్నాడు. తన సొంత భూమిలో 1997లో శివాలయం నిర్మించడం ప్రారంభించాడు. సుమారు రూ.రెండు లక్షల వరకు వెచ్చించి 1999లో మందిర నిర్మాణాన్ని పూర్తి చేశాడు. అందులో శివ లింగాన్ని ప్రతిష్ఠించాడు. తాను కట్టించిన మందిరంలో ఆయనే పూజారిగా వ్యవహరించాడు. ప్రస్తుతం అన్ని కులాల వారు ఆలయంలో ఉన్న శివలింగాన్ని పూజిస్తున్నారు. కార్తీక మాసం, శివరాత్రి తదితర పర్వదినాల్లో ఆలయానికి భక్తుల తాకిడి ఉంటున్నది. అప్పట్లో ఊరికి దూరంగా ఉన్న శివాలయం ప్రస్తుతం గ్రామం విస్తరించడంతో గ్రామ నడిబొడ్డులోకి మారింది. మారయ్య మరణించిన అనంతరం ఆయన కుమారుడు కిషన్ ప్రస్తుతం ఆలయానికి పూజారిగా వ్యవహరిస్తున్నాడు.


మారయ్య(ఫైల్)


ఆలయంలోని నంది విగ్రహం

**గ్రామస్తులందరూ దర్శించుకుంటున్నారు..**



దళితుడైన మారయ్య నిర్మించిన ఆలయాన్ని ప్రస్తుతం అన్ని కులాల వారు దర్శించుకుంటున్నారు. దళితులను అంటరానివారుగా చూసే పద్ధతిని మార్చేందుకు ఆయన ఆలయం నిర్మించారు. గ్రామ మధ్యలోనే ఆలయంలో ఉండడంతో భక్తులు నిత్యం దర్శించుకుంటున్నారు.

-రమేశ్, పెద్ద దేవాడ

**పండుగలకు ప్రత్యేక పూజలు..**



శివాలయానికి పండుగ రోజుల్లో భక్తుల తాకిడి ఉంటుంది. పండుగ రోజుల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. కార్తీక మాసంలో ప్రతిరోజూ శివ నామ సంకీర్తనలు, భజనలు ఉంటాయి. శివరాత్రికి ప్రత్యేక పూజలతోపాటు అన్నదానం ఏర్పాటు చేస్తారు.

- శివానంద్ అప్పా, మాజీ సర్పంచ్

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నిజాంసాగర్, మార్చి 9: మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం గ్రామంలో సీసీ రోడ్డు పనులను మాజీ జడ్పీటీసీ జయప్రదీప్ శనివారం ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామస్తులకు సౌకర్యంగా మారుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు శారద, యువజన సంఘం అధ్యక్షుడు ఆకాశ్, ఎంపీటీసీ గంగారెడ్డి, నాయకులు రఫీ, మహిపాల్, గంగాధర్‌సేట్, రాములు, నారాయణ, బాలయ్య, వెంకన్న, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల మందికి ఉచిత గ్యాస్ పంపిణీ

డోంగ్లీ, మార్చి 9: కేంద్ర ప్రభుత్వం లక్షల మందికి ఉజ్వల్ యోజన పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసిందని బీజేపీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అక్షయ్ పటేల్, ధనంజయ్ పాటిల్, నాయకులు గజానంద్ పాటిల్, అరుణ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

కామారెడ్డి, మార్చి 9 : రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు సాందీపని కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న సుజాత ఎంపికైంది. హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర హాకీ టీంలో సుజాత పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు హరిస్మరణ్ రెడ్డి, బాలాజీ రావు, ప్రిన్సిపాల్ సాయిబాబు, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బాన్సువాడ టౌన్, మార్చి 9 : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా నేడు (ఆదివారం) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తా నుంచి ఫారెస్టు కార్యాలయం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ నాందేవ్ శనివారం తెలిపారు. బస్టాండ్, ప్రభుత్వ దవాఖాన, పోలీసు స్టేషన్, మిస్రిగల్లి, టీచర్స్ కాలనీ, తాడ్కోల్ చౌరస్తా, గొలిగూడా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.